క్లుప్తంగా

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న మేయర్ నూర్జహాన్

ఏలూరు టౌన్: జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బోధనాసుపత్రి సమీపంలోని రెడ్‌క్రాస్ మెడికల్ షాపు వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మేయర్ షేక్ నూర్జహాన్ గురువారం ప్రారంభించి మాట్లాడారు. బాటసారులు, కార్మికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రపంచంలో ఏ విపత్తు సంభవించినా రెడ్‌క్రాస్ సంస్థ ముందుగానే స్పందించి సేవా కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి విపత్తు ఎక్కడ చోటు చేసుకున్నా రెడ్‌క్రాస్ సేవలో ముందుంటుందన్నారు. కార్యక్రమంలో ఏలూరు నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, రెడ్‌క్రాస్ కార్యదర్శి బి.బెన్ని, డాక్టర్ ఆర్ఎస్ఆర్‌కే వరప్రసాద్, టి.రామారావు, కె.కృష్ణారావు, బీసీహెచ్ నారాయణ, ఆర్.శివశంకర్ తదితరులున్నారు.

సాగు పట్టాలు మంజూరు చేయించాలి



ఆనంద ప్రకాష్‌ను సత్కరిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): దళిత, వెనుకబడిన వర్గాల రైతులకు శాశ్వత సాగు పట్టాలను మంజూరు చేయించాలని ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనంద ప్రకాష్‌ను బహుజన సేన సమితి నాయకులు కోరారు. స్థానిక జెడ్పీ అతిథి గృహం వద్ద గురువారం ఆయన్ని వారు కలిశారు. ఈ సందర్భంగా బహుజన సేన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జిజ్జువరపు రవిప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ, అటవీ, పోరంబోకు, భూములను సాగు చేసుకుంటున్న దళిత వెనుకబడిన వర్గాల రైతులను గుర్తించి వారికి శాశ్వత పట్టాల మంజూరుకు ప్రభుత్వం, అసైన్డ్ కమిటీ చైర్మన్‌తో మాట్లాడి తగు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆనందప్రకాష్‌ను దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు చంద్ర మంద్రు విమలమ్మ, ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కపాము దాసు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వైద్యం సీఎం జగన్ ఘనతే

- ఎమ్మెల్యే ఆళ్ల నాని
- 94వ రోజు 43వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం



43వ డివిజన్‌లో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: రాష్ట్రంలో వైద్య రంగంలో నూతన సంస్కరణలు చేయటంతోపాటు, అనేక కొత్త పథకాలు అమలు చేస్తూ పేదలకు మరింత మేలు చేస్తోన్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు నగరంలో 94వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం 43వ డివిజన్‌లో ఏకేజీ సెంటర్, నూకాలమ్మగుడి ప్రాంతంలో నిర్వహించారు. కార్పొరేటర్ జనపరెడ్డి కనకశ్రీ రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు జనపరెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే నానికి ఘన స్వాగతం పలికారు. నాని ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలులో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. అవ్వాతాతలను అప్యాయంగా పలుకరిస్తూ ప్రతినెలా పింఛన్ సక్రమంగా అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక లోపంతో పథకాలు అందకపోతే వాటిని పరిష్కరించి అర్హులకు వర్తింపజేయాలని నాని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత చేరువ చేస్తూ విస్తృతం చేశారని వివరించారు. ఆరోగ్యశ్రీ పథకంలో పేదలకు శస్త్ర చికిత్సలు ఉచితంగా చేస్తూనే, మరోవైపు విశ్రాంతి తీసుకునే కాలంలో రోగులకు పౌష్టికాహారం కోసం ఆరోగ్య ఆసరా డబ్బులు ఇవ్వటం దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేదన్నారు.

రోగులకు అపన్న హస్తం అందిస్తూ వారి జీవితాల్లో ఆనందాన్ని నింపేలా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని నాని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్‌గురునాథ్, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, మాజీ చైర్మన్ మంచెం మైబాబు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మధ్యాహ్నపు బలరాం, బండారు కిరణ్‌కుమార్, నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, కార్పొరేటర్లు జిజ్జువరపు విజయనిర్మల, పొలిమేర దాసు, యర్రంశెట్టి సుమన్, పార్టీ నేతలు అర్జి నాగేశ్వరరావు, తోట సుధీర్, పిట్టా ధనుంజయ్, కోలా భాస్కరరావు, కొల్లిపర సురేష్, అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్ బాపిరాజు, ఎంహెచ్ఓ డాక్టర్ మాలతి, పీఓ కృష్ణమూర్తి, తహసీల్దార్ సోమశేఖర్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఉన్నారు.

పంట కాలువపై ఆక్రమణ కొట్టివేత



ఆక్రమణదారుడితో గోడను పగలకొట్టిస్తున్న తహసీల్దార్ సోమశేఖర్

ఏలూరు రూరల్ : పంటకాలువ ఆక్రమణలను ఉపేక్షించేంది లేదని తహసీల్దార్ బి.సోమశేఖర్ హెచ్చరించారు. గురువారం ఏలూరు మండలం చాటపర్రు జగనన్న కాలనీ పనులు పరిశీలించి వెళుతున్న ఆయన కొమడవోలు రోడ్డు వైపు పంట కాలువ, ఆర్అండ్‌బీ రోడ్డు మధ్య గట్టుపై వెలసిన ఆక్రమణపై ఆరా తీశారు. ఆక్రమణదారుడిని పిలిచి ప్రశ్నించారు. రోడ్డు, పంటకాలువ గట్లు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఆక్రమణతో సాగునీరు పారుదలకు ఆటంకం ఏర్పడుతుందన్నారు. ఆక్రమణదారుడితో గోడ పగలగొట్టించారు. తర్వాత వీఆర్వో శేషగిరిరావు పొక్లెయిన్ రప్పించి నిర్మాణం మొత్తాన్ని కూలదోయించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎం.సరళకుమారి, వీఆర్వో శేషగిరిరావు, కార్యదర్శి రవీంద్ర సైతం ఉన్నారు.

వైభవంగా గంధం అమావాస్య వేడుకలు



నూకాలమ్మవారికి పూజ చేస్తున్న అర్చకుడు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక కొత్తపేట నూకాలమ్మవారి గంధం అమావాస్య వేడుకలు గురువారం ఆలయం వద్ద వైభవంగా నిర్వహించారు. భక్తులు పసుపు, కుంకుమ, గాజులు, చద్ది నైవేద్యాలు, పానకాలు సమర్పించుకొన్నారు. అమ్మవారికి విశేష అలంకరణ చేసి కుంకుమ పూజలు చేశారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. గణపవరం మండలం పిప్పరకు చెందిన దానేశ్వరి చండీ మేళం (కేరళ డ్రమ్స్ వాయిద్యం), మంగళ సన్నాయి, పోతురాజు బాబు వేషధారణ నృత్య ప్రదర్శన ఆకర్షణగా నిలిచాయి. ఆలయ ప్రధాన అర్చకుడు మంత్రవాది రామకృష్ణ యోగానంద శర్మ విశేష పూజలు చేగా, ఆలయ కార్య నిర్వహణాధికారి నాగం సన్యాసిరావు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ నక్క నాగేశ్వరావు, కార్పొరేటర్ జనపరెడ్డి కనక శ్రీ రాజేశ్వరి కృష్ణ, పొలిమేర దాసు, 43 డివిజన్ అధ్యక్షుడు వెల్లంకి రాజు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు సాడి నూకరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు గొంతిన రామకృష్ణ, గొంతిన సర్వేశ్వరరావు, మాజీ చైర్మన్ కరణం రాజు, జంప సూర్యనారాయణ, ఉల్లింగుల సురేష్, భావిశెట్టి కేశవ, సంపంగి కిరణ్, ద్వారపురెడ్డి సాగర్, పెంటకోట రమణ, బుదిరెడ్డి లక్ష్మణరావు తదితరులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన



చాటపర్రు జగనన్నకాలనీలో ఇంటి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న తహసీల్దార్ సోమశేఖర్

ఏలూరు రూరల్: జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తోందని తహసీల్దార్ బి.సోమశేఖర్ అన్నారు. గురువారం ఆయన చాటపర్రులో జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం వెనువెంటనే బిల్లులు చెల్లిస్తోందని సోమశేఖర్ తెలిపారు. లబ్ధిదారులు ఖాతాలో నేరుగా జమ చేస్తోందన్నారు. ముందుగానే ఇసుక, ఐరన్‌తో పాటు సిమెంట్ అందిస్తుందని, ఇళ్లు వేగంగా కట్టుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. కాలనీల్లో రోడ్లు, డ్రెయినేజీ, వీధిలైట్లు ఏర్పాటు చేసిందని తెలిపారు. అనంతరం స్థానిక సచివాలయానికి వెళ్లి ఇళ్ల నిర్మాణంపై ఆయన చర్చించారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు.

తొలి దశలోనే బోద వ్యాధిని గుర్తించాలి



కిట్లు అందజేస్తున్న డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాస్

ఏలూరు టౌన్ : బోదకాలు వ్యాధిని తొలిదశలోనే గుర్తించి చికిత్స తీసుకోవాలని నగర డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాస్ సూచించారు. కొత్తపేట అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 12 పంపుల సెంటర్ 25వ సచివాలయంలో యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రోహిత్ ఆధ్వర్యంలో బోదకాలు బాధితులకు మార్బిడిటీ మేనేజ్‌మెంట్ కిట్స్ పంపిణీ గురువారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ కాళ్ల వాపులు, జ్వరంతో బాధపడుతుంటే వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలను సంప్రదించాలని సూచించారు. డాక్టర్ రోహిత్ మాట్లాడుతూ క్యూలెక్స్ దోమ కాటువల్ల ఫైలేరియా సంక్రమిస్తుందన్నారు. దోమ కాటు అనంతరం రక్తంలో పెట్టిన గుడ్లు పెరగడం వల్ల గజ్జల వద్ద వాపు రావడం, కాళ్లు, చేతులకు హైడ్రోసిల్, తదితర భాగాల్లో బోద వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అసిస్టెంట్ మలేరియా అధికారి గోవిందరావు మాట్లాడుతూ దోమల వల్ల డెంగీ, మలేరియా, చికెన్ గున్యా, మెదడు వాపు, బోద వ్యాధులు మనుషులకు వస్తాయన్నారు. ఈ సందర్భంగా సబ్బు, టవల్, మగ్గు, రెండు సబ్బులు, ఒక యాంటీబెట్‌తో కూడిన ఆయింట్‌మెంట్ ఉన్న కిట్లను 28 మందికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ తుమరాడ స్రవంతి, ఏఎన్ఎం జి.వెంకటలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ఎం.శ్రీనివాసరావు, సచివాలయ అడ్మిన్ జి.మహేష్, ఆశ కార్యకర్తలు, సీహెచ్ దేవి, పి.దేవి, అనూరాధ, శివపార్వతి, సుబ్రహ్మణ్యేశ్వరి, సుమలత, చిట్టెమ్మ, వలంటీర్లు ఉన్నారు.

తపాలా శాఖ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ధర్నా



పోస్టల్ కార్యాలయంలో ఏఎస్పీకి వినతి పత్రం అందిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత తపాలా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక పెద్ద పోస్టాఫీసు, సత్రంపాడు ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఆవరణలోని తపాలా శాఖ ఎస్పీ కార్యాలయాల వద్ద గురువారం ధర్నా చేశారు. ఈ మేరకు సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టల్స్ ఏఎస్పీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ఏపీ సర్కిల్ కార్యదర్శి దాసరి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ తపాలా శాఖలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై ట్రేడ్ యూనియన్ నాయకులు చేస్తోన్న అసత్య ఆరోపణలను ఖండించారు. ఆ ఆరోపణలను 15 రోజుల్లోగా నిరూపించకుంటే వారిపై పోస్టల్ ఛీఫ్ పీఎంజీ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ధర్నా అనంతరం ఏలూరు పెద్ద పోస్టాఫీస్ నుంచి ఊరేగింపుగా పాత బస్టాండ్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అక్కడ నుంచి ఊరేగింపుగా సత్రంపాడు పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయానికి చేరుకున్నారు. ధర్నాలో దళిత ప్రజా సంఘాల తుపున జేఏసీ చైర్మన్ చాగంటి సంజీవ్, నేతల రమేష్ బాబు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ జిల్లా సభ్యులు మేతర అజయ్ బాబు, దాసరి రమేష్, డాక్టర్ మెండెం సంతోష్ కుమార్, పొలిమేర హరికృష్ణ, కొరబండి బాబూరావు, గొల్ల కిరణ్ కుమార్, భూపతి అప్పారావు, మేతర సురేష్, బంగారు రజనీ కుమార్, రిటైర్డ్ ఎస్సై ఎం.ప్రభాకరరావు, మేరుగు సత్యనారాయణ, సంఘం రాష్ట్రంలోని నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సంపన్నుల కోసం చట్టాల మార్పు సిగ్గుచేటు



మేడే పోస్టర్ విడుదల చేసిన నాయకులు

ఏలూరు (టూటౌన్): కార్మికవర్గం ప్రాణ త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అత్యంత సంపన్నుల కోసం మార్పు చేయడం సిగ్గు చేటని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఉమామహేశ్వరరావు అన్నారు. స్థానిక ఎన్ఆర్‌పేటలోని అల్లూరి సత్యనారాయణ భవనంలో గురువారం సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఆర్ లింగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగం, లౌకిక వాదం, ఫెడరలిజం, మత సామరస్యం అంటే ఏమాత్రం ఇష్టం లేని బీజేపీ మతోన్మాదాన్ని పెంచే ప్రయత్నం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికవర్గానికి రక్షణగా ఉన్న 44 చట్టాలను కార్పొరేట్స్ కోసం నాలుగు లేబర్ కోడ్లుగా మార్చారని ఆరోపించారు. మోదీ పాలనలో నిరుద్యోగం రోజు రోజుకి పెరుగుతోందని ధ్వజమెత్తారు. మేడే స్ఫూర్తితో బీజేపీ నుంచి దేశాన్ని, ప్రజానీకాన్ని కాపాడుకోవాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో 27 మండలాల్లోనూ మేడే పతాకావిష్కరణ, ప్రదర్శన, సభలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మేడే వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. బి.సోమయ్య, కె.విజయలక్ష్మి, రాజు, ఎం.నాగమణి, కె.వెంకట్రావు, ఎస్ రాంబాబు, ఆర్‌వీఎస్ నారాయణ, ఎస్‌కే సుభాషిణి, వి.సాయిబాబా పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత



మాట్లాడుతున్న పిరమిడ్ మాస్టర్లు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): మానసిక ఆందోళన, అనారోగ్య సమస్యలను జయించేందుకు శ్వాస మీద ధ్యాస కేంద్రీకరించడం ఒక్కటే పరిష్కారమని పిరమిడ్ మాస్టర్లు బండి శ్రీనివాస్, పిల్ల శివశక్తి, ఆకుమల్ల ఆయిషా అన్నారు. స్థానిక పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో కనకాల వరలక్ష్మి సంకల్పంతో ఇటీవల నిర్వహించిన 108 రోజుల ఇంటింటా ధ్యానం కార్యక్రమం విజయవంతమైన నేపథ్యంలో గురువారం స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి సత్రంలో విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిరమిడ్ మాస్టర్లు మాట్లాడుతూ ఎటువంటి ఒత్తిడులనైనా ధ్యానంతో అధిగమించవచ్చని, ధ్యానం ఉపయోగాలను ప్రతి ఒక్కరిలో అవగాహన కలిగించాల్సిన బాధ్యత పిరమిడ్ మాస్టర్లు తీసుకుంటున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన అన్నమయ్య కీర్తనలతో ధ్యానం, కూచిపూడి నృత్యాలు, స్పిరిచ్యువల్ హౌసీ అలరించాయి. కార్యక్రమంలో కోపూరి చెన్నకేశవరావు, మాజేటి శేషగిరిరావు, మాజేటి శ్యామల, ఎర్నేని ప్రసాద్, జోస్యుల సురగాని రవీంద్ర, కూర్మాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరంలోని సుంకరవారి తోట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ ఏలూరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టి.శశిధర్ పేర్కొన్నారు. ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు శ్రీపర్రు, మానూరు, జాలిపూడి, మాదేపల్లి, కలకుర్రు, వెంకటాపురం పంచాయతీ పరిధిలోని ఆళ్ల నాని కాలనీ, బాలాజీ నగర్, శివకామాక్షి నగర్, వినాయక నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	16	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	36	చిక్కుడు కాయలు	80
వంకాయలు (కాంతులు)	40	చామదుంపలు	54
వంకాయలు (తెలుపు)	36	ములక్కాడలు	05-07
బెండకాయలు	24	కంద	46
పచ్చిమిర్చి	28	బీట్‌రూట్	36
కాకర కాయలు	40-44	కీరా దోస	36
బీరకాయలు	40	ఫ్రెంచ్‌బీన్స్	96
బీరకాయలు (పందిరి)	56	అల్లం	130
క్యాబేజీ	20	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	36	పాలకూర	10
దొండకాయలు	18	చుక్కకూర	10
బంగాళదుంపలు	22	తోటకూర	10
ఉల్లిపాయలు	20	గోంగూర	07
గోరుచిక్కుడు	46	పుదీనా	05
దోసకాయలు	26	బఠాణి	60
అనబకాయ (1)	10-12	క్యాప్సికమ్	72
పొట్లకాయ(1)	15	చిలకడదుంప	30

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	28
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	28
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	43
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	28

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	23
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	31
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	19
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	27
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	26
ఏలూరు - బీహెచ్ఈఎల్	22.15	34820	31
ఏలూరు -బీహెచ్ఈఎల్	09.00	4794	34
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	33
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	34
ఏలూరు - బెంగళూరు	14.00	4021	--
ఏలూరు -తిరుపతి	16.00	4830	33

కాంగ్రెస్‌ను నిర్వీర్యం చేసేందుకే కేసులు

ఏలూరు (టూటౌన్): కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేసేందుకే రాహుల్ గాంధీపై అక్రమ కేసులు బనాయించి, అన్యాయంగా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేశారని పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆరోపించారు. స్థానిక కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేశారు. కేంద్రంలోని బీజేపీ వైఖరిని ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీపై కుట్రలు చేస్తోందని రుద్రరాజు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక అనేక రకాలుగా హింస, దాడులు పెరిగి పోయాయని, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఇన్‌చార్జి సుంకర పద్మశ్రీ, ఏలూరు నగర ఇన్‌చార్జి రాజనాల రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రం పరిశీలన

పోలవరం రూరల్ : మండలంలోని ఎల్ఎన్‌డీపేట పునరావాస కేంద్రాన్ని ట్రైనీ కలెక్టర్ స్వరూప్ గురువారం పరిశీలించారు. పునరావాస కేంద్రంలో ఇళ్ల నిర్మాణం, వసతులు తదితర సమస్యలను నిర్వాసితులను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలలను కూడా పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారంపై ఆరాతీశారు. విద్యను అందిస్తున్న విధానంపై తెలుసుకున్నారు. ఈయన వెంట ఐటీడీఏ డీఈ శ్రీనివాసరావు, సెక్రటరీ పి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

ద్వారకాతిరుమల : శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన తీగల జనార్ధన శేషు గురువారం రూ. 2.50 లక్షలు విరాళంగా అందజేశారు. ముందుగా ఆయన కుటుంబ సమేతంగా స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అనంతరం ఈ విరాళాన్ని నిత్యాన్నదాన కార్యాలయంలో జమచేశారు. దాత కుటుంబానికి ఆలయ ఏఈఓ కేవీఎస్ రాజు విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

సమస్యలపై కలెక్టర్‌కు వినతి

కుక్కునూరు : కుక్కునూరు ఆర్అండ్‌బీ ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టాలని, పోలవరం ప్రాజెక్ట్ 41.15 కాంటూర్ పరిధిలోని గ్రామాలకు పరిహారం చెల్లించాలని కోరుతూ కుక్కునూరు జెడ్పీటీసీ కుంజా నాగేశ్వరావు, ఎంపీపీ చేబ్రోలు గీతావాణి గురువారం ఏలూరులో జరిగిన సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్, జెడ్పీ చైర్మెన్‌లకు వినతిపత్రం అందించారు. సాంకేతిక సమస్యల వల్ల రహదారి నిర్మాణంలో జాప్యం జరిగిందని పదిహేను రోజుల్లో రహదారి నిర్మాణం పనులు తిరిగి ప్రారంభించేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హామీ ఇచ్చారని ఎంపీపీ, జెడ్పీటీసీలు చెప్పారు.

ప్రకృతి వ్యవసాయంతో సంపూర్ణ ఆరోగ్యం

ద్వారకాతిరుమల : పుడమితల్లికి జీవం.. మానవాళికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేది ప్రకృతి వ్యవసాయమేనని ప్రకృతి వ్యవసాయ మండల ఇన్‌చార్జి ఒబిలిశెట్టి గోపాలకృష్ణ అన్నారు. మండలంలోని తిరుమలంపాలెం సచివాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం నవధాన్యాలు (పచ్చిరొట్ట ఎరువులు) ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం డిజిటల్ ఎల్-2 సుబ్బారావు, గ్రామ సర్పంచ్ పల్లి నిర్మల, ప్రసాద్, సచివాలయాల మండల కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ(చిన్న చిన్ని), ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు ప్రజాప్రతినిధుల సత్కారం

దెందులూరు: ఏఎంసీ చైర్మన్‌గా నియమితులైన అప్పన ప్రసాద్‌ను గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గంటా ప్రసాదరావు, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏఎంసీ కార్యవర్గాన్ని అభినందించారు. అందరికీ పదవుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి, ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావులకు ప్రజాప్రతినిధులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు మండల స్థాయి అధికారులతో సమీక్ష

పెదపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారుల సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్ నిర్మలజ్యోతి తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల ప్రత్యేక అధికారితో పాటు నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఈ సమీక్షలో పాల్గొంటారని పేర్కొన్నారు.